


అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




సంపుటి - 2 సంచిక -46 శుక్రవారం 18 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రాజ్యాంగాధిపతినే ఆదేశిస్తారా?

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది - గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



**న్యూఢిల్లీ,,ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లం

## సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ



- తదుపరి విచారణ వరకు యథాతథ స్థితి
- సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ
- కొత్త చట్టంపై స్టే ఇవ్వొద్దని అభ్యర్థన
- అంగీకరించిన ధర్మాసనం
- ప్రభుత్వ కౌంటర్‌పై తర్వాతి ఐదు రోజుల్లో
- రిజాయిండర్లు వేయాలని పిటిషనర్లకు ఆదేశం
- విచారణ మే 5వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):**
తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లబోమని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. వక్ఫ్ సవరణ చట్టంపై ఎలాంటి స్టే ఇవ్వొద్దని అభ్యర్థించింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా నమోదైన పిటిషన్లపై, సుప్రీంకోర్టు లేవనెత్తిన అభ్యంతరాలపై సమాధానం ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు.. తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన**

**-తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్**




2లో

# ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడి



## వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

- జపాన్ పర్యటనలో
- తొలిరోజే కీలక ఒప్పందం
- ఫ్యూచర్ సిటీలో పెట్టుబడికి అంగీకారం
- సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు-చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. .మిగతాది 2లో...

# గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు

- ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- ఇవ్వవద్దన్న హైకోర్టు
- గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు
- జరిగినట్లు ఆరోపణలు
- సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను
- కొనసాగించవచ్చని స్పష్టీకరణ




2లో

# ప్రజలే కూలుస్తారు

## ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకేం

- బంగ్లాదేశ్ మాదిరిగా ప్రజలేఉద్యమిస్తారు
- కంచభూములపై ప్రధాని
- నరేంద్ర మోడీ మౌనమెందుకు? : కెటిఆర్




హైదరాబాద్**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** :
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు."ఈ ప్రభుత్వాన్ని పడగొ ట్టే ఖర్మ మాకేం పట్టలేదు %ా% బం గ్లాదేశ్ లాగా ప్రజలే కూలగొడతారు" అంటూ సంచల న వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం అని, ప్రజలు తమ దగ్గరకు వచ్చి ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారని మాత్రమే చెప్పారని అన్నారు. కాంర గెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనే ప్రజలే కోరుతున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలని తాము కోరుకుంటున్నామని, రేవంత్ రెడ్డే ఐదేళ్లు సిఎంగా ఉండాలని ఉద్ఘాటించారు. అప్పుడే రాష్ట్రంలో కాం గ్రెస్ మరో 20 ఏళ్ల పాటు అధికారంలోకి రాదని విమర్శించారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలని అన్నారు.మిగతాది 2లో...

# పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్

- ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



2లో.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక
- చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో
- మంత్రి పొంగులేటి



7లో.

# ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడి

(మొదటి పేజి తరువాయి)
మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

**సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం**
**కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం**

హైదరాబాద్,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు-వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ-ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# ప్రజలే కూలుస్తారు

(మొదటి పేజి తరువాయి)
పార్టీ ఫిరాయింపులను మెదలు పెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆ యారాం గయారాం సంస్కృతిని ఇందిరాగాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు. పార్టీ మారిన ఎం ఎల్ఎలు ఎక్కడ ఉన్నారో వారికే తెలియటం లేదని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. తనకేం తెలుసని కడియం శ్రీహరి అంటున్నారని.. ఆయన ఏ పార్టీలో ఉన్నారో అంత అ యోమయంగా ఉందని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌ను స్వాగతిస్తున్నామని అన్నారు. వందల ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరణ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని చెప్పాలనటం సంతోషకరమని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ తర్వాత ఇంకో సిఎం అయితే రాజీనామా చేసేవారని.. రేవంత్ రెడ్డి కాబట్టి దులుపుకుని పోతున్నారని విమర్శించారు.

ఇది హెచ్‌సియు విద్యార్థులు, ప్రొఫెసర్ల, పర్యావరణవేత్తల విజయం అని కెటిఆర్ అభివర్ణించారు. అధికార మదంతో విర్రవీగి రారాజులం, నియంతలం అని భావిస్తే అది పొరపాటు అని పేర్కొన్నా రు. గచ్చిబౌలి హెచ్‌సియు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాయని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తమ వాదనను సమర్థిస్తూ నివేదికను అందజేసిన కేంద్ర సాధికార సంస్థకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. న్యాయస్థానంలో విషయం తేలేదాక కంచ గచ్చిబౌలి భూమిని తాకట్టు పెట్టడానికి, లీజుకు ఇవ్వరాదని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. ఆర్థిక అవకవతవలపై ఏజెన్సీలతో విచారణ చేయాలని సుప్రీంకోర్టుకు ఇచ్చినా నివేదికలో తెలిపిందని అన్నారు.

**ప్రధాని మోదీ స్పందించి విచారణకు ఆదేశించాలి**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని కెటిఆర్ అన్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోదీకి కూడా కాంగ్రెస్ కుంభకోణంలో వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో లేదా సిబిఐ, సివిసి లేదా ఇతర విచారణ సంస్థలతో విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ డైలాగులు కొడితే సరిపోదని%ా% విచారణ జరిపించాలని కోరారు. మోదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారని ఏడాది క్రితం మోదీ అన్నారని గుర్తుచేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కాంగ్రెస్ సర్కార్‌పై మోదీ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రవచనాలు చెబుతున్న మోదీ..రేవంత్ ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఆర్ఆర్ ట్యాక్స్ అని మాట్లాడిన ఏడాది తర్వాత హెచ్‌సియులో ఏదో జరుగుతుందని హర్యానాలో మాట్లాడారని పేర్కొన్నారు. రూ. 10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే విచారణ జరపాల్సిందేనని పేర్కొన్నారు. హెచ్‌సియులో ఏ సమస్య ఉన్నా వస్తానని రాహుల్ గాంధీ గతంలో చెప్పారని.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, అందుకే హెచ్‌సియు వ్యవహారంలో రాహుల్ గాంధీ నోరు మెదపడం లేదని ఆరోపించారు. చెరువును తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపించారు. ఏఐ వీడియోలు లేవన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద కూడా రేవంత్ రెడ్డి కేసులు పెడతారా..? అని అడిగారు. బిజెపికి చిత్తశుద్ధి ఉందా.. లేదా..? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తామని, నెలాఖరులో బిఆర్ఎస్ సమావేశం తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్లి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో బిజెపికి ఎండగడతామని అన్నారు.మూటల వేట సిఎందే కానీ.. సిఎస్, అధికారులు బలవుతున్నారని కెటిఆర్ అన్నారు. ఇప్పుడు ఐఎఎస్, అటవీ అధికారుల వంతు అయ్యిందని పేర్కొన్నారు. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉం డాలని సూచించారు. కొందరు పోలీసులు రేవంత్‌రెడ్డి సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రేవంత్‌కి సొంత సైన్యంలా పనిచేస్తోన్న కొంతమంది పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

# కాంగ్రెస్ కు బిజెపి భయపడుతోంది

**అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు**
**2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే**
**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జీషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్
గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

## 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

న్యూఢిల్లీ,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.ది

# గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రం కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.గ్రూప్-1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గ్రూప్-1 ఫలితాల్లో అవకతవకలు జరిగాయనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలుగు మీడియం విద్యార్థులను నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వచ్చాయి.

## జీడిమెట్లలో విషాద ఘటన

# పిల్లలను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

హైదరాబాద్,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు-చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

# పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్

## ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం

## ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు-చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు-చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ,,**ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు.నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# నిప్పు లేనిదే పొగ వస్తుందా?






**- అవిశ్వాస తీర్మానం ఎలా విరిగిపోతుంది?**

**- నిజా నిజాలను పాతరేసింది ఎవరు?**

**అవిశ్వాసంపై డైరెక్టర్ల ఫిర్యాదు వట్టిదేనా?**

**పర్వతగిరి/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** ఎంతో కొంత నిజం లేనిదే ఏ సందర్భం ప్రచారంలోకి రాదంటారు. అలాంటిది నిధుల దుర్వినియోగం చేశారని పర్వతగిరి మండలం చౌటపల్లి సొసైటీ డైరెక్టర్లే సొసైటీ పాలకులపై ఫిర్యాదు చేశారు. రోజుల తరబడి సంబంధిత అధికారిక కార్యాలయాల చుట్టూ డైరెక్టర్లు న్యాయం కోసం ప్రదక్షిణలు చేశారు. సంబంధిత ఉన్నతాధికారులతో పాటు పాలకవర్గాన్ని సైతం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆవేదన వ్యక్తపరిచారు. నిజా నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని, సమగ్ర విచారణ చేపట్టిన తర్వాత అక్రమానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలకవర్గం డైరెక్టర్లు ఓ యజ్ఞం ప్రదర్శించారు. సంబంధిత అధికారి వరంగల్ డిసిఓ నీరజ కు సమర్పించిన ఫిర్యాదు పై వారు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానం పెడితే డైరెక్టర్లు గైర్హాజర్ కావడం వల్ల అవిశ్వాస తీర్మానం విరిగిపోయిందని ప్రకటించారు. రోజుల తరబడి ప్రాయాస పడుతూ 50 నుంచి 60 లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం చేశారని ఫిర్యాదు చేస్తే, అవిశ్వాసం ఎలా విరిగిపోతుంది? లక్షల రూపాయలు సొసైటీ సొత్తును దుర్వినియోగం చేశారని డైరెక్టర్లే డైరెక్ట్ ఫిర్యాదు చేసినప్పుడు అవిశ్వాసం ఎలా విరిగిపోతుందని చర్చ జరుగుతుంది. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవలేదు అన్న చందంగా సొసైటీ వ్యవహారం తయారయింది. లక్షల రూపాయలు అన్యాక్రాంతం అయ్యాయని ఓ ప్రచారం జరిగినప్పుడు ఎంతో కొంత నిజం ఉండే ఉండాలి కదా అంటున్నారు. నిప్పు లేనిదే పొగరాదు అన్న చందంగా ఎంతో కొంత అక్రమం జరగనిదే ఇలాంటి సందర్భం ప్రచారంలోకి రాదని పరువతగిరి మండల ప్రజలు మాట్లాడుతున్నారు. అసలు వ్యవస్థలోని ఏ శాఖలో చూసిన అవినీతి ఆరోపణలు చాలా తక్కువగా ప్రచారంలోకి వస్తాయి. అవి కూడా నిలబడలేని పరిస్థితిలో కొద్ది సమయంలోనే కుప్పకూలిపోతున్నాయి. కారణాలు ఏమై ఉంటాయి? లక్షల రూపాయల దుర్వినియోగం చేసిన వారిని వెంటనే బాధ్యతలనుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, సొసైటీ నిధులను పరిరక్షించాలని డైరెక్టర్లు కోరినప్పుడు ఆ నిజాలను పాతరేసింది ఎవరు? డైరెక్టర్లు తీర్మానం చేసే రోజు గైర్హాజరు కావడానికి ప్రత్యర్థులు ఎవరై ఉంటారు? అన్న సందర్భం పర్వతగిరి మండల పరిధిలో ఇప్పటికీ ప్రచారం అవుతూనే ఉంది. ఎంతో కష్టపడి వరంగల్ జిల్లా కలెక్టర్, వరంగల్ డిసిఓ, వరంగల్ డిసిసిబి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వద్దకు ప్రదక్షిణలు చేసి, నిజా నిజాలపై సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులను శిక్షించాలని కోరుతూ విజ్ఞప్తి చేసిన డైరెక్టర్ల ప్రయత్నం ఉత్తదేనా? అంటూ స్థానికులు మాట్లాడుతున్నారు.

### గతంలో అదే సొసైటీ పై మంత్రి ఆగ్రహం

చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమానికి గత సంవత్సరం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరైనారు. 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి, చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న వ్యవహారాలను పరిశీలించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి.

### ప్రతి సొసైటీలో ఇదేతంగం

గత ప్రభుత్వం పరిపాలన సమయంలో వరంగల్ జిల్లాలోని అన్ని సొసైటీలకు భవన నిర్మాణాలు అమలయ్యాయి. అందులో గోదాం నిర్మాణాలు, కార్యాల నిర్మాణాలు నిర్మించారు. నిర్మాణ పనుల్లో చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారు తమ ఇష్టానికి నిధుల అక్రమాలకు పాల్పడినారని ఆరోపణలు వినిపించాయి. ఈ తతంగం ఒకటి రెండు సొసైటీలో కాదు, వరంగల్ జిల్లాలోని ప్రతి సొసైటీలో ఈ పరిస్థితి ఇప్పటికీ కదలాడుతూనే ఉంది. సొసైటీల నిర్వాకం బయట పెట్టడానికి అక్కడక్కడ కొంతమంది డైరెక్టర్లు సహకరించేందుకు సిద్ధమవుతున్నారు. మరికొద్ది రోజుల్లో నిధుల దుర్వినియోగంపై ఓ ఉద్యమ మొదలుకానుందని సంకేతాలు వినిపిస్తున్నాయి.

### పరిపాలన సమయం పొడిగించారు

గతంలో ఏర్పాటైన సొసైటీల పాలకవర్గం పరిపాలన సమయం ముగిసిపోయినప్పటికీ కొంతకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గం పరిపాలన సమయాన్ని పొడిగించేందుకు అంతగా ఆసక్తి చూపించినప్పుడు, నిధుల దుర్వినియోగంపై ఎందుకు పట్టింపు చేయడం లేదని కొంతమంది డైరెక్టర్లు మనస్థాపానికి లోనవుతున్నారు. నిజాయితీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా పోయింది. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కొంతమంది మాత్రమే సంబంధిత ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు ఆత్మీయులుగా ఉంటున్నారని మొహం చాటేస్తున్నారు. అవినీతి పై నిజాలు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్న డైరెక్టర్ల వివరణ మరో సంచికలో..

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి.**

**- బడి బాట బ్యానర్ ఆవిష్కరించిన ఎంపీడీవో కిషన్.**



**రాయపర్తి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారె కృష్ణమూర్తి,ఏంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట కార్యక్రమ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న 8 మంది విద్యార్థులు గురుకులాలలో సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్రా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# ఎల్.ఆర్.ఎస్ పురోగతిపై సమీక్ష

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, ఎల్.ఆర్.ఎస్ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జిడబ్ల్యుఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో 41 వేల 754 భూ ప్లాట్ ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు రాగా అందులో 24 వేల 699 దరఖాస్తులకు ఫీజుల చెల్లింపు కొరకు మంజూరు చేయగా అందులో 5787 మంది 107 కోట్ల 61 లక్షల రూపాయల మేర ఫీజులు చెల్లించగా, 382 మందికి క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు అందజేయడం జరిగిందని, మిగిలిన ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయుటకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్దికరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. పట్టణాలు నగరాల్లో చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ఎల్.ఆర్.ఎస్ ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ విసిలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, డిఎఓ అనురాధ, డిటిసిపి జ్యోతి, జిల్లా మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు భారీ జరిమానా




**నర్సంపేట/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా నియంత్రణకై ఎక్సైజ్ అధికారులు నిరంతర దాడులు నిర్వహింస్తున్నారు. ఈ దాడులలో భాగంగా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన జరుపుల రమ నాటు సారా విక్రయిస్తూ అధికారులకు పట్టుబడగా నర్సంపేట తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. అయినప్పటికీ ఆమె బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నాటు సారాను విక్రయిస్తూ అధికారులకు పట్టుబడగా ఆమెను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేసి నర్సంపేట తహసిల్దార్ రాజేష్ ఎదుట హాజరుపరచగా బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను జరుపుల రమకు 50 వేల జరిమానా విధించగా ఆమె చలానా రూపంలో చెల్లించడం జరిగింది. బైండోవర్ ఉల్లంఘించి నేరాలకు పాల్పడితే ఆరు నెలలు వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తాసిల్దార్ రాజేష్ హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఎస్సై శార్వాణి సిబ్బంది పాల్గొన్నారు.

# అనీమియా ముక్తు భారత్ సిస్టంపై శిక్షణ

**- వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**





వరంగల్/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన గురువారం అనీమియా ముక్తు భారత్, ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఐ.ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, ఫార్మసిస్ట్ సృజన పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు డిఎంహెచ్ఓ మాట్లాడుతూ భారతదేశం నుండి రక్తహీనతను పూర్తిగా తొలగించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.ఈ ప్రోగ్రాం గురించి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, యుక్త వయస్సు వారికి తగ్గట్టుగా మందుల పంపిణీ, ఐరన్ మాత్రలు, ఐరన్ సిరప్స్ సక్రమంగా పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన చేశారు.ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సబ్ సెంటర్ వరకు పేషెంట్ కు అందించే మందుల పంపిణీ సరైన రీతిలో నిల్వ, రవాణ ప్రణాళికను సక్రమంగా నిర్వహించడానికి ఒక్క రోజు శిక్షణ ప్రోగ్రాం ఏర్పాటు చేయడమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్, ఫార్మసిస్టులు బత్తిని సుదర్శన్ గౌడ్, యం. అవినాష్, వి.రాజేందర్, పూర్ణ చందర్, సుధారాణి, ఎల్ డి కంప్యూటర్ నాగరాజు, పిహెచ్సి, యూపిహెచ్సిల ఫార్మసిస్టులు, విసిసియంలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం చారిత్రాత్మకం

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**







**వరంగల్/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం చారిత్రాత్మకమైందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి–నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుండి అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

భూమి హక్కుల భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.1971లో అమలు చేస్తున్న చట్టంలో ట్రాన్సాక్షన్స్, మ్యుటేషన్, సక్సెషన్ లో సమస్యలు, లోపాలు ఉండటంవల్ల వాటిని సవరిస్తూ 2020 సంవత్సరం ఆర్ ఓ ఆర్ చట్టంలో కొన్ని మార్పులు చేసినను ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అందులో ఆపిల్ వ్యవస్థ లేదని తెలిపారు. దీన్ని సులభతరం చేస్తూ భూభారతి చట్టం ఫిబ్రవరి లో తీసుకువస్తూ రెండు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమ, నిబంధనలను రూపొందించిందని అన్నారు.ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు ఈరోజు నుండి 25వ తేదీ వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు మండలాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో సంగెం, గీసుగొండ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై రైతులు, ప్రజల సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియజోద్దీన్, రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు



**హనుమకొండ/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టమే భూభారతి చట్టమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్ లో భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహశీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి తీసుకువచ్చారని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటనునిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు



అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహశీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల పాలిట వరం

### భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

**భూపాలపల్లి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):**భూ భారతి చట్టం రైతుల పాలిట వరం మని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఘనపురం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతుల భూములకు పట్టాలు, భూమి హక్కులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని తెస్తామని తెలిపిన విధంగా వివిధ రాష్ట్రాల్లో అధ్యయం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిందని, మే మాసం నుండి మన జిల్లాలో కూడా ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని చట్టంలో జత చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అన్నారు. ధరణి పోర్టల్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు పంట రుణాలు రాక అమ్మకానికి అవకాశం లేక ఎంతో వేదన అనుభవించారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి, జన్కో ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసిత ప్రజలు పరిహారం రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దరణిలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని అందుకే ధరణిని స్వస్తి చెప్పి కర్షకులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 12 నెలలు సుదీర్ఘంగా చర్చించి పటిష్టమైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా వచ్చిన హక్కులు వంద సంవత్సరాలు అయినా ఎవరూ మార్చడానికి ఆవకాశం లేకుండా పటిష్టంగా తయారు చేసినట్లు ఆయన వివరించారు. భూపాలపల్లి జిల్లాలో 10,900 ఎకరాలకు పట్టాలు లేక రైతులు ఇబ్బందులు



పడుతున్నారని ఈ చట్టం ద్వారా వారందరి సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. ధరణి ద్వారా దళారులు భూములను అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు అనుకూలమైనటువంటి చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం నూతన చట్టాన్ని
తెచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులకు అండదండలు ఉండే విధంగా అవినీతి రహిత చట్టాన్ని తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిచ్చి బ్యాంకు రుణాలు, భూ హక్కులు కల్పిస్తామని స్పష్టంచేశారు. 12 సంవత్సరాలు రికార్డుల ఆధారంగా చుట్టుపక్క రైతులను విచారించి పట్టా రైతు బీమా కల్పిస్తామని చెప్పారు. దళారీలకు, పైరవీకారులకు అవకాశం లేకుండా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ నూతన చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. మనందరం రైతు బిడ్డలమని రైతు కుటుంబాలనుంచి వచ్చిన వాళ్ళమేనని, రైతే దేశానికి వెన్ను ముఖ అని మనందరం రైతులకి అండగా నిలిచి వాళ్లకు న్యాయం చేద్దామని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. అట్టి దీర్ఘకాలిక సమస్యలను సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉన్నందున పరిష్కరించలేకపోయామని భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం








లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ యొక్క అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, సింగిల్ రెండో చైర్మన్లు కుమార్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి

### - యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



**పర్వతగిరి/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు చేసిందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని అనిల్ తీవ్రంగా ఖండించారు.

## డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుంది

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై అవగాహణ



పర్వతగిరి/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త): మండలంలోని చింతనెక్కొండ, పర్వతగిరి గ్రామంలో మహిళ సంఘాల సభ్యులతో గురువారం సర్వోదయ సంస్థ అద్వర్యంలో సఖి సెంటర్, వరంగల్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సెలర్ శోభారాణి మాట్లాడుతూ సఖిసెంటర్ మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ,మరియు సర్వోదయ సంస్థ అధ్వర్యం లో పనిచేస్తోందని చెప్పారు. మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోస్కో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సెలర్ శోభారాణి, కేసు వర్కర్ తిరుమల, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, వివోఏలు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈత కోసం వెళ్ళి ఇద్దరు బాలురు మృతి

సాగర్ కాలువలో ఈతకోసం వెళ్ళిన ఇద్దరు బాలురు ఈత రాక మృత్యువడిలోకి చేరుకున్నారు. ఖమ్మం నగరంలో త్రీటౌన్‌లోని గాంధీ చౌక్ ప్రాంత నివాసి అన్నం సుబ్బారావు, -రేణుకా దంపతుల కుమారుడు కిరణ్ తేజ (16 ) , పంపింగ్ వేల్ ప్రాంతానికి చెందిన కూచిపూడి ముద్దు కృష్ణ-, అర్చనల కుమారుడు బెన్విత్(16 ) ఇద్దరు బాలురు మంచి స్నేహితులు. ఇటీవల పదో తరగతి పరీక్షలు రాశారు. వేసవి సెలవులు కావడంతో గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో క్రికెట్ అడుకుంటామని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి దానవాయి గూడెం వద్ద మున్నేరు చెక్ డ్యామ్ సమీపంలోని సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు వెళ్ళి ఈత రాక ప్రమాదవశాత్తు నీళ్ళలో మునిగి గల్లంతయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక గజ ఈతగాళ్ళు డిఆర్ఎఫ్ బృందానికి సమాచారం అందించి వారి సేవలను వినియోగించినప్పటికి వారిని రక్షించలేకపోయారు. పోలీసులు గజఈతగాళ్లతో గాలించి మృతదేహాలను బయటకు తీసి మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన ఇరు కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ బాలురుల మ్రతదేహాలను సందర్శించి నివాళు ులర్పించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే!

## - కేంద్రంలోని బీజేపీ రాజకీయ ప్రతీకారానికి దిగుతోంది

వరంగల్/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త): నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారంహన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్ లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి, మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమేనని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష






సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని సోనియా గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.పి కడియం కావ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు, సంగీత్, దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝూన్సి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన దేవుడి ఆంబోతు

## - తల్లడిల్లిన ఆ గ్రామ ప్రజలు



**పెనుబల్లి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట గ్రామంలో దేవుడి ఆంబోతు అనారోగ్యం కారణంగా మృతి చెందింది. గురువారం ఆ ఊరి ప్రజలు ఆంబోతు మృతి పట్ల తల్లడిల్లిపోయారు. మృతి చెందిన ఆంబోతును ఆ గ్రామంలోని ప్రజలంతా దైవ సమానంగా భావించేవారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఆంబోతును గ్రామస్తులు ట్రాక్టర్ పై మేళా తాళాలతో సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలంతా పనిగట్టుకుని పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆంబోతు మృతి చెందడం వల్ల గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

# ఆఖరి వడ్లు గింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

**కల్లూరు/ఏప్రిల్17(జర్నలిస్టు వార్త):**ఆఖరి వడ్లు గింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామం లో వరి కొనుగోలు కేంద్రానికి గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.పరిశీలించారు. పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో సీసీ ద్వారా రైతు పంట, కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్న ఎంఎల్ఏ మట్టా రాగమయి. అక్కక్కడ అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యం వివరాలు అధికారులు, రైతులు ద్వారా తెలుసుకొని ప్రస్తుత పరిస్థితి ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి తెలియజేసారు. అనంతరం పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రంలో రోజుకు 8 లారీలు లోడు కొనుగోలు జరుగుతుంది అని ఎంఎల్ఏ తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ బోగస్ ప్రచారాలు నమ్మద్దు.. వరి





కొనుగోలు కేంద్రం లో చివరి వరకు వున్న ఆఖరి ధాన్యం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు భరోసా ఇచ్చిన ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గత సీజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఖాతాల్లో వేసిన బోనస్, పంట డబ్బులు చూసుకోండి అని బిఆర్ఎస్ పార్టీ కీ చురకలు అంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అని. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులు ప్రభుత్వం అని ఎంఎల్ఏ రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## - బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి.

## - బడి బాట బ్యానర్ ఆవిష్కరించిన ఎంపీడీవో కిషన్.



**రాయపర్తి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారే కృష్ణమూర్తి,ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట కార్యక్రమ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న 8 మంది విద్యార్థులు గురుకులాలలో సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారికి రెండు రోజులు జైలు శిక్ష

ధర్మసాగర్ /ఏప్రి17ల్(జర్నలిస్ట్ వార్త):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పిఎస్ పరిధిలోని డ్రంక్ అండ్ టెస్టులో మద్యం సేవించి దొరికినటువంటి రామంచ చందు తండ్రి చంద్రమౌళి, జనగాని శ్రీధర్ అను హసన్పర్తి చెందిన వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా వీరికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ప్రతిరోజు ధర్మసాగర్ పిఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నందువలన ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని ఒకవేళ నడిపినట్లయితే జైలు శిక్షలు పడతాయి ధర్మసాగర్ స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్నారు.

## -ఎంఈఓ కి ట్రస్మా వినతిపత్రం

**సత్తుపల్లి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లిలో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతిపరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు గురువారం సత్తుపల్లి ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరిటఅడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి అవి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను



మోసగిస్తున్నారని ఆరోపించారు. పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ , విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూ బదనాం చేస్తున్నారు. విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన ,రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారు. అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారు. ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ రాజేశ్వరరావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు వినతిపత్రం





అందజేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని రాజేశ్వరరావు గారికి హామీ ఇచ్చారు. కార్పొరేట్ కరికులం పేరుతో చేసేమోసాలను నినాదాలు చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రాతినిధ్యం వహించాలి

సత్తుపల్లి/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రాతినిధ్యం వహించాలని శారీరక, మానసిక దృఢత్యం పెంచుకోవాలని సత్తుపల్లి సి ఐ కిరణ్ కుమార్, సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు ప్రత్యేక అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు . సుధా అన్నారు. గురువారం. స్థానిక గుడిపాడు రోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్ నందు ప్రీప్రైమరి విద్యను పూర్తి చేసి ప్రైమరీ స్కూల్ నకు,ప్రైమరీ విద్యను పూర్తి చేసి హై స్కూల్ కు ప్రమోట్ అయిన విద్యార్థులకు ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐ.యన్.టి.యన్.ఓ. వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతీయ స్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పోటిలలో మొదటి స్థాయిలో ఉత్తీర్ణత సాధించి, రెండవ స్థాయిలో జరిగిన పోటీ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రత్యేక బహమతులు, గోల్ట్ మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించిన 120 మంది విద్యార్థులను





అభినందిస్తూ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి సి ఐ కిరణ్ కుమార్, సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు ప్రత్యేక అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు . సుధా కొనకళ్ళ అతిధిగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రాతినిధ్యం వహించాలని శారీరక, మానసిక దృఢత్యం పెంచుకోవాలని కిరణ్ సూచించారు. విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలని సుధా కొనకళ్ళ సూచించారు.




ఈ కార్యక్రమంలో చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణ, డైరక్టర్లు ఆర్. సుజాత, ఆర్. రాకేష్, యం. రవికుమార్ ఉపాధ్యాయులు, విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డుమీద ఎప్పటికి మొరిగే కుక్కలను నోరు మూయించే సమయం దగ్గరలో ఉంది

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## -ధాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలి





ధర్మసాగర్/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త): రోడ్డుమీద ఎప్పటికీ మొరిగే కుక్కలను నోరు మూయించే సమయం దగ్గరలో ఉందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని తెలిపారు. మొరిగే కుక్కలు ఎప్పటికీ మొరుగుతూనే ఉంటాయని వాటి నోర్లు ముయించే సమయం దగ్గర్లోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య


మృతుని ఫైల్ ఫోటో

**మామునూరు/ఏప్రిల్ 17 (జర్నలిస్ట్ వార్త):** మామునూరు సర్కిల్ పరిధిలోని సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పెనుముచ్చు శ్రీనివాసు అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. గురువారం మామునూరు ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ అనే వ్యక్తి కుటుంబ కలహాల రిత్యా తమ ఇంటిలో ఎవరూ లేని సమయం చూసి, సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకొని మృతి చెందినట్లు తన తల్లి పెనుముచ్చు జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయ బాయి



**కూసుమంచి/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం బికార్య తండా వాస్తవ్యులు,వెంకట్ నాయక్ ,దీపిక వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## హత్య కేసులో నేరస్తుని పట్టుకున్న పోలీసులు

### రిమాండ్ కు తరలించినట్లు వెల్లడి

### -కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్



**ములుగు/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త)** ములుగు జిల్లా. కన్నాయిగూడెం. పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజుల క్రితం జరిగిన హత్యయత్నం ఘటనలో నిందితుని కన్నయ్య గూడెం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పోలీసులు మాట్లాడుతూ హత్య యత్నానికి పాల్పడిన నిందితుడు కొద్ది రోజులుగా పరారీలో ఉన్నాడు నమ్మదగిన సమాచారం మేరకు అతని ఆచూకీ గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బౌతు రాజు అనే వ్యక్తి ని కత్తితో పొడిచి హత్య ప్రయత్నం చేసి పరారీలో ఉన్న దుర్గం మహేష్ ను పట్టుకొని రిమాండ్ చెయ్యడం జరిగిందని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ఉద్యాన వన శాఖాధి కారిగా సునీల్ కుమార్

### - ఉత్తర్వులు జారీ యాస్మిన్ బాషా



**భూపాలపల్లి ఏప్రిల్ 17 జర్నలిస్టు వార్త** అదనపు భాద్యతతో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు 317 ఉత్తర్వులు మేరకు నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిన సందర్భంగా హార్టీ కల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ సునీల్ కుమార్ కు జిల్లా ఉద్యాన వన శాఖాధి అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం ఆ శాఖ సంచాలకుల ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉద్యాన వన శాఖాధికారిగా నియమించబడిన సునీల్ కుమార్ గురువారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తన నియామకపు ఉత్తర్వులు ప్రతిని అందచేశారు.

# వ్యభిచారం గృహంపై పోలీసుల మెరుపు దాడి

## -హెచ్ఐవి పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్,సెల్ ఫోన్లు,టూ వీలర్, నగదు స్వాధీనం







**నర్సంపేట/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** వ్యభిచార గృహంపై నర్సంపేట పోలీసులు,టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా గురువారంమెరుపు దాడి చేసి వారి గుట్టు రట్టు చేశారు. ఈ నేపథ్యంలో వ్యభిచారం నిర్వకురాలు,ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లు,ఒక విద్యార్థితో పాటు మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. నర్సంపేట సీఐ దేవనపల్లి రమణమూర్తి కథనం ప్రకారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారు లో నూతనంగా నిర్మించిన ఓ భవనంలో కిన్నెరపు ఉమా అనే మహిళ తన ఇంట్లో సెక్స్ వర్కర్లతో వ్యభిచారం నిర్వహిస్తున్నది. ఇతర ప్రాంతాల నుండి మహిళలను వ్యభిచార రొంపులో కి దింపి తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నది. నర్సంపేట పట్టణానికి చెందిన కిన్నెరపు ఉమా నర్సంపేట మండలంలోని బానోజీపేట గ్రామానికి చెందిన కొయ్యల రమేష్, బానోజీపేట గ్రామానికి చెందిన విద్యార్థి కొయ్యల నితిన్ అలాగే నర్సంపేట పట్టణానికి చెందిన కేసనపల్లి విక్రమ్ అనే యువకుడు ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లతో కలిసి వ్యభిచార నిర్వహిస్తున్నది. పక్క సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు, నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై దాడి చేసినట్లు తెలిపారు. ఇందులో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళాతో పాటు ఒక విద్యార్థి,మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఆ నలుగురితో పాటు మరో ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లతో కాపడినట్లు సీఐ తెలిపారు. వ్యభిచారం గృహంలో తనిఖీలు చేపట్టగా 29 హెచ్ఐవి పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్,5 సెల్ ఫోన్లు,1 ద్విచక్ర వాహనం,రూ. 2750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపి నలుగురు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై దాడిలో టాస్క్ ఫోర్స్ సీఐ కె. శ్రీధర్,డబ్ల్యూఏ ఎస్.ఐ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ,కానిస్టేబుల్ బి.రాజు,బి. నరేష్, ఎం.గణేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత నాయకుల జయంతి రోజు స్కూల్ నడిపిన యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -టీ పి టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు.



**ఖమ్మం/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి రోజైన ఏప్రిల్ 5వ తారీఖు స్కూల్ నడిపిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోని, శిక్షించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. గురువారం ఖమ్మం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉన్న సూపరెండెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుల కొరకొప్పు రామారావు మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం నుండి వచ్చే సెలవలు కచ్చితంగా అమలు చేయాలని, అమలు చెయ్యని స్కూల్స్ పైన, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారు లను డిమాండ్ చేశారు. ప్రతి సెలవు దినాన్ని కచ్చితంగా అమలు చేయాలని, సెలవు దినాల్లో స్కూల్స్ నడపటం యాజమాన్యాలకు పరిపాటిగా మారిందని దీని ఖండిస్తున్నామని అన్నారు. జగ్జీవన్ రావ్ పుట్టిన జనం సందర్భంగా పనిచేసిన న్యూ విజన్, హార్వెస్ట్, ఇన్ ఫీల్డ్, బిబిఎం ,ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టే గురుమూర్తి, శ్రీనివాసరావు డేవిడ్, విజయ్ ,రాంబాబు పాల్గొన్నారు.

## దొంతి కి మంత్రి పదవి రావాలని మేడారం లో మొక్కులు



**నర్సంపేట/ఏప్రిల్17(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కాలని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడారం సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు చెల్లించుకున్నారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి రావాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పంబి వంశి,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండల బిసి సెల్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ వారోత్సవాలు 4,వ రోజు










**వర్ధన్నపేట/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** అగ్నిమాపక వారోత్సవాలు గురువారం 4వ, రోజుకు చేరుకున్నాయి. జిల్లా శాఖ ఆదేశాల మేరకు వర్ధన్నపేట, రాయపర్తి మండలాలతో పాటు కొండూరు గ్రామంలో అగ్ని ప్రమాదాలపై విస్తృత ప్రచారం అవగాహన సదస్సులు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా నివారించాలి, ప్రమాదం నుండి ఎలా బయటపడాలి, ప్రజలకు కొన్ని మెళుకువలు అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు బావిలో పడినప్పుడు, భూ ప్రకంపనలు వచ్చినప్పుడు, లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినప్పుడు, గ్యాస్ వల్ల ప్రమాదం జరిగినప్పుడు, వ్యవసాయ క్షేత్రాలపై అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, వాటినుండి ఎలా బయటపడాలో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రమాదం జరిగిన వెను వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి, అగ్నిమాపక శాఖ సహాయ సహకారాలు ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా అగ్నిమాపక శాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి, రవీందర్, దేవేందర్ రెడ్డి, అజ్మీర్ పాషా , గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే మోడీ సర్కార్ అక్రమ కేసులు

### - టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన

### - గన్ పార్క్ నుంచి బషీర్ బాగ్ ఈడీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### - ధర్నాలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల



**హైదరాబాద్/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. గన్ పార్క్ నుంచి బషీర్ బాగ్ ఈడీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఈడీ కార్యాలయం ముందు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోడీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందన్నారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలనే ఈ ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ హెరాల్డ్ కు రూ.90 కోట్లు రుణం ఇస్తే మనిలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని సోనియా గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. గుజరాత్ లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు చేసిందని, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరైనా ఉన్నారా? అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం







**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు**

హనుమకొండ/ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో భూభారతి చట్టంపై గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాలులో ప్రజా పాలన, ప్రగతి బాట భూభారతి చట్టం రైతులకు చుట్టం, భూభారతి చట్టంపై ప్రజలు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా నూతన చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జవాబిచ్చారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మామునూరు సభలో అనేక సమస్యలమయంగా ఉన్న ధరణి పోర్టల్ ను రద్దు చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంగా భూసమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. సమస్యల మయంగా మారిన ధరణి పోర్టల్ స్థానంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం నిలుస్తుందన్నారు. భూభారతి చట్టంతో భూ కబ్జాదారులకు వణుకు పుడుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటలపాటు అందుబాటులో ఉంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, నాయకులు ఎప్పుడు వెళ్లిన వెంటనే అపాయింట్మెంట్ లభిస్తుందన్నారు. ధరణిలో ఉన్న లోపాలు, ఎదురవుతున్న సమస్యలు



పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రజలు, రైతుల అభిప్రాయాలను స్వీకరించడం జరిగిందన్నారు. అందరి అభిప్రాయాల మేరకు భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా ప్రజలతో, ప్రజలందరి మధ్యలో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండాలని తమకు సూచించారని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూ భారతి చట్టం జూన్ రెండవ తేదీ నుండి ఆన్లైన్ అవుతుందన్నారు. ఐనవోలు తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం త్వరలో చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న ఈ సదస్సులో చట్టానికి సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో సాదా బైనామా ద్వారా అప్లికేషన్లు పెట్టుకున్నారని, సాదాబైనామా అప్లికేషన్లను భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించునుందన్నారు. వారసత్వ భూములు, మ్యుటేషన్ విషయంలో ఏవైన తప్పులు జరిగినా వాటిని సవరించుకునే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందన్నారు. ఈ చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సదస్సు హాజరైన వారిని కోరారు. భూ సమస్యలపై రైతులు, ప్రజల నుండి అప్లికేషన్ స్వీకరించేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని, హెల్ప్ డెస్క్ లలో వినతులను అందజేయాలని తెలిపారు.

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

భూ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించుకునే అవకాశం ఈ చట్టం ద్వారా లభించిందని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. చట్టం తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

ధరణి పోర్టల్ ద్వారా రైతులు, ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడ్డారని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రైతులు, ప్రజలు చెప్పేవి వాస్తవమైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉండేదని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల భూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురాధ, తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘుపతి రెడ్డి, హసన్ పర్తి పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏపి ప్రభుత్వం ఆర్డినెన్స్

### సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ



**అమరావతి ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ-అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

### భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు



**తిరుపతి,,ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

**గతంలో ధరణిలో అనేక మోసాలు**

**లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం**

**భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి**



**నారాయణపేట,,ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** :ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్వరలో పెరగనున్న మద్యం ధరలు



**హైదరాబాద్,,ఏప్రిల్ 17(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో త్వరలో మద్యం ధరలు పెరగనున్నాయి. ఇటీవలే బీర్ల ధరలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇతర మద్యం ధరలను కూడా పెంచడానికి సిద్ధమవుతోంది. అయితే.సామాన్య ప్రజలు ఎక్కువగా తాగే 'చీప్ లిక్కర్' ధరలను మాత్రం పెంచే ఆలోచన లేదని తెలుస్తోంది. కేవలం అధిక ధర కలిగిన మద్యంపై స్వల్పంగా ధరలు పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై ఎక్సైజ్ శాఖ అధికారులు లోతుగా చర్చిస్తున్నారు. మార్కెట్ ధరల ఆధారంగా ఈ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. మద్యం ధరలను పెంచడానికి రెండు లేదా మూడు రకాల ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఏ విధానాన్ని అమలు చేస్తే ఎంత అదనపు ఆదాయం వస్తుందన్న వివరాలను కూడా ఈ నివేదికలో స్పష్టంగా తెలియజేయనున్నట్టుగా సమాచారం. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటుంది. బాటిల్ రేటు ఐదు వందల రూపాయల కంటే ఎక్కువ ఉన్న లిక్కర్‌పై కనీసం 10 నుంచి 15 శాతం అదనంగా ధరలు పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.

ధరల పెంపుతో సుమారుగా రూ.2 వేల కోట్ల ఆదాయం గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు 30 వేల కోట్లకు పైగా మద్యంపై ఆదాయం వచ్చింది. ఈ ధరల పెంపు ద్వారా రాష్ట్ర ఖజానాకు ఏడాదికి దాదాపు రూ. 2,000 కోట్ల అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగింది. ముడి సరుకుల ధరలు పెరగడం, ఉత్పత్తిదారుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత బీర్ల ధరల పెంపుకు సంబంధించి ఈ నిర్ణయం తీసుకుంది. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం ధరలను అధ్యయనం చేసిన ఒక ప్రత్యేక కమిటీ కూడా ధరల పెంపునకు అనుకూలంగా నివేదిక సమర్పించింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టే అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టుగా తెలిసింది. అయితే ఈ ప్రతిపాదనలపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఒకవేళ ఆమోదం లభిస్తేమొదట మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి ఆ తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 'కోర్ట్' మరో రికార్డ్ !




నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, 'కోర్ట్' సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.

ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా నటి అభినయ వివాహం





బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.

సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.

దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన 'బాహుబలి-1'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి' చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా 'బాహుబలి-1' సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. 'బాహుబలి-1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన ప్రాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాథ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం'చౌర్య పాఠం'

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ "అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది"అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది"అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# 'సారంగపాణి జాతకం'ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..

ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం 'సారంగపాణి జాతకం' అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోషా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.




రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ "ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?" అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.